# థాంక్యూ మిస్టర్ ప్రెసిడెంట్

శ్రీరంగం ఎస్సెస్ కథ

అతడికి తెలియకుండా అతడి వెంటవున్న మారణాయుధం ఎలా బైటపడింది?

అది రాష్ట్రపతి నిలయం. అక్కడ ఒక ముప్ఫై **వరకు** యువకులు ఉన్నారు. వాళ్ళ ముఖాల్లో ఆతృత స్పష్టంగా కనిపిస్తూంది.

నిముష నిముషానికీ వాచీ చూసుకుంటున్నారు. ఇంకా తొమ్మిది కాదేం అని తొందరపడ్తున్నారు.

వాళ్ళంతా జర్నలిజం విద్యార్థులు.

ఎడ్యుకేషన్ టూర్‌లో ఒక భాగంగా రాష్ట్రపతిని కలవాలని ప్రశ్నలు అడగాలనీ, తాము జర్నలిస్ట్ అని అనిపించుకోవాలన్న కాంక్ష ఉన్నవాళ్ళు వాళ్ళు.

ఇంకో పదిహేను నిముషాలలో తొమ్మిది అవుతుందనగా,

బయట లాన్‌లో ఉన్న విద్యార్థులను లోపలికి రావలసింది అన్నట్టు రాష్ట్రపతి పి.ఎ. పిలిచారు.

అందరూ ఒక్కసారి కదిలేరు. ఎగ్జయిట్‌మెంట్‌తో ఒక్క వివేక్ తప్ప.


అప్పటిదాకా మామూలుగానే ఉన్న వివేక్‌కి కడుపులో నొప్పి మొదలైంది.

అతను ఈ టూర్ మొదలు అయినప్పటి నుంచీ దేవుణ్ణి ప్రార్థిస్తూనే ఉన్నాడు. తనకు నొప్పిరాకూడదు అని. ఒకవేళ అది వచ్చినా రాష్ట్రపతిని కలిసే సమయంలో రాకుండా చేయ్ అని దేవుణ్ణి తలచుకోని క్షణంలేదు.

ఆ భగవంతుడు ఎంత నిర్దయుడో అనుకుంటూ జేబుల్ని తడుముకున్నాడు.

జేబులో ఒక మాత్ర తగిలింది.

అతని తోటివాళ్ళంతా ఒక్కొక్కరే వెళ్ళిపోయారు. తనకు ఆ భాగ్యం తప్పినా వాళ్ళకు ఎందుకు తప్పించడం అని అతను



ఎవరికి కడుపునొప్పి సంగతి చెప్పలేదు.

స్ట్రిప్ పాక్‌లో ఉన్న మాత్ర తీసి మింగేసాడు. మాత్ర పని చేయడానికి సరిగ్గా ఒక యిరవై నిముషాలవుతుంది. అప్పటిదాక తను కదలలేదు, గట్టిగా ఊపిరితీయలేదు.

అతనికి ఈ కడుపునొప్పి మొదలయి సరిగ్గా ఆరునెలలయింది. ఉన్న డాక్టర్లంతా చూశారు. అన్ని పరీక్షలు చేయించారు.

ఎవరికీ ఏమీ అంతుబట్టక పోయేటప్పటికి "యిది ఎపెండిసైటిస్" ఆపరేషన్ చేయించుకోవాలి అన్నారు.

తన భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఆపరేషన్ చేయించుకున్నాడు.

ఆపరేషన్ జరిగి సరిగ్గా రెండు నెలలయింది.

ఆసుపత్రిలో ఉన్నన్నిరోజులూ బాగానే ఉంది. ఇంటికి రాగానే మళ్ళీ మొదలయింది.

ఆపరేషన్ చేసిన సర్జను దగ్గరికి వెళ్ళాడు.

అతడు తన్ని పరీక్ష చేసి "ఎపెండిక్సు తీసేసేను కదోయ్. ఇంకా నొప్పి ఎక్కడనించి వస్తుంది" అన్నాడు.

"ఎక్కడి నుంచి వస్తుందో నాకు తెలియదు. కాని అప్పుడప్పుడు నొప్పివస్తుంది. ఇదివరకటి కంటే ఎక్కువగా వస్తుంది" అన్నాడు.

"సరే అయితే ఈ మాత్రలు వాడు" అంటూ కొన్ని మాత్రలు రాసిచ్చేడు.

ఇంటికి వచ్చిన తర్వాత తన అన్న ద్వారా విన్నాడు. తన నొప్పి సైకలాజికల్ నొప్పి అని డాక్టరు అన్నాడని.

సైకలాజికల్ నొప్పి అంటే ఊహించుకున్న నొప్పి. తనకు అంత ఊహే ఉంటే ఎప్పుడో నంబర్ వన్ రైటర్ అయిపోయేవాడు. ఇలా ఫాక్టులు సేకరించి రాసే కోర్సుకే రాక పొయేవాడు.

మాత్రలు వేసుకున్నా నొప్పి తగ్గలేదు.

వారం తర్వాత అదేమాట డాక్టరితో అన్నాడు.

"నొప్పి వచ్చినప్పుడు ఈ బిళ్ళ వేసుకో క్రమేపి అదే తగ్గిపోతుంది" అంటూ తాత్కాలిక ఉపశమనానికి మాత్ర రాసిచ్చాడు డాక్టరు.

అప్పటినుంచి తన వెంట ఈ మాత్ర— నీళ్ళ సీసా ఖచ్చితంగా వుండాల్సిందే.

తనకు జీవితంలో ఒక కోర్కె వుంది. అదే రాష్ట్రపతికి దగ్గరగా కూర్చొని అతన్ని ఒక ప్రశ్న అడిగి అతనితో ఫోటో తీయించుకోవాలని.

అందుకే దేవుళ్ళకి మొక్కులు మొక్కాడు. ఈ టూర్ బయలుదేరేముందు రాష్ట్రపతితో కలిసే సమయంలో నొప్పి రాకుండాచేయి భగవాన్ అని.

కాని తన కోరికను తుంచివేస్తూ నొప్పి వచ్చింది.

అతనికి ఆ నిమిషంలో ఈ నొప్పిని నయం చేయలేని డాక్టర్ల మీద కోపం వచ్చింది.

వివేక్ వాచీ చూసుకున్నాడు.

సరిగ్గా తొమ్మిది అయింది.

ఇంకా రాష్ట్రపతి వచ్చే వుంటారు. తన స్నేహితులు అతన్ని ఇంటర్వ్యూ చేస్తూంటారు.

ఈ క్షణాలు వాళ్ల మనసుల్లో శాశ్వతంగా ముద్రవేసుకుంటాయి.

అంతే ఆలోచిస్తున్నకొద్దీ గుండె బరువైంది. మళ్లీ వాచ్ చూసుకున్నాడు. తొమ్మిది, పది.

కడుపులో నొప్పి కొంచెం తగ్గినట్టనిపించింది.

కాని తను కదలాలంటే నొప్పి ఇంకా తగ్గాలి.

మరో అయిదు నిమిషాలలో తగ్గా

తనకు ప్రెసిడెంట్‌ని చూసే చాన్సు వుంటుంది. అంతకంటే ఆలస్యం అయిందంటే తన కల కలగానే వుండిపోతుంది.

దేవుడు ప్రార్థన విన్నట్టుగా సరిగ్గా అయిదు నిమిషాలలో తగ్గిపోయింది.

ఇప్పటికే ఆలస్యం అయిందని కంగారుగా పరిగెత్తాడు వివేక్ లోపలికి.

పెరిగెడుతున్న తన్ని ఆపి సెక్యూరిటీవాళ్లు తనికీ చేసారు.

"తొందరగా, తొందరగా"— అని తను ఆరాటపడుతున్నా వాళ్లు నింపాదిగానే తన జేబుల్ని శరీరాన్ని తడిమేరు.

"నో యూగో" అన్నాడు సెక్యూరిటీ మాన్.

అతన్ని దాటి పరుగుతో మెటల్ డిటెక్టర్ రూం గుండా పరిగెడుతూ, తను గది మధ్య చేరటం ఏమిటి ఒక్కసారిగా సెక్యూరిటీ అలారం మోగటం ఏమిటి— రెండూ ఒక్కసారే జరిగాయి.

కన్నుమూసి కన్ను తెరిచేలోగా నలుగురు కమాండోలాంటి మనుష్యులు తన్ను చుట్టముట్టేరు.

వెనుక ఇద్దరు, ముందర ఇద్దరు తన్ను గట్టిగా పట్టుకున్నారేమో ముందరవాళ్ల బరువంతా తనమీద పడుతూందేమో ఒక్కసారి కడుపులో నొప్పి తను భరించుకోలేనంత తీవ్రంగా మొదలైంది.

"ఎప్పుడూ రానంత నొప్పి ఆ క్షణంలో రావడంతో" తను రాష్ట్రపతి నిలయం మొత్తం ప్రతిధ్వనించేంత కేకవేసేడు. దానితో ఆగకుండా అలా అరుస్తూనే వున్నాడు.


అతని కేకలికి లోపల వున్న స్నేహితులు మొదట కొందరు అటు తర్వాత అందరూ వచ్చారు.

సంగతి తెలుసుకున్నారు.

అప్పటికి తన ముందర వున్న వాళ్లు కొద్దిగా తనమీద బరువు తగ్గించారేమో నొప్పి కొద్దిగా తగ్గింది.

తన ఫ్రెండ్స్ తనతో "నువ్వు లోపలికి ఆయుధం లేకుండా రావాలని తెలుసుగా,

## ఆశ



కరుణని ప్రేమగా అడిగాడు కళ్యాణ్ "నా గుప్పెట్లో ఏముందో కరెక్ట్‌గా చెప్తే నిన్ను సిన్మాకు తీసుకెళ్తా!"

"ఏనుగు" ఏడిపించటాన్కి అందామె.

"వెరీగుడ్! ఎలా కనిపెట్టావ్! సాయంత్రం సిన్మాకెళ్దామా?" అడిగాడు కళ్యాణ్ — ఆశగా.

"...!?!"

—ఎస్.వి.కళ్యాణి (బెండమూర్లంక)

మరి ఎందుకు తెచ్చావ్'' — అన్నారు.

''నేను ఏ ఆయుధం తేలేదు. మొదట సెక్యూరిటీ నన్ను చెక్ చేసే పంపించింది.''

''ఒంటిమీద మెటల్ లేకపోతే మెటల్ డిటెక్టర్ అలారం ఎందుకు మ్రోగుతుంది.''

''అది పాడై వుంటుంది. కావాలంటే మళ్ళీ నన్ను చెక్ చేసుకోమనండి.''

తన్ను బయటికి తెచ్చి మళ్ళీ చెక్ చేసేరు. ఈసారి సెర్చి చాలా పగడ్బందీగా జరిగింది.

వాళ్ళకు ఏమి దొరకలేదు.

కాని తను మెటల్ డిటెక్టర్ గదిలోకి వెళ్ళగానే తిరిగి అలారం మ్రోగింది.

ఈ వింత చూద్దామని ప్రెసిడెంటే స్వయంగా తన దగ్గరికి వచ్చేరు.

అతన్ని చూసిన క్షణం తన వంట్లోని నరాలన్నీ ఒక్కసారి బిగుసుకున్నాయి ఉద్వేగంతో.

అంతే కడుపు చీలుస్తున్నట్టుగా కడుపు నొప్పి, కళ్ళు బైరు కమ్మడం జరిగింది.

తను అలానే నేల మీదకు వొరిగిపోయాడు.

* * *

వివేక్ కళ్ళు తెరచేటప్పటికి కళ్ళ ముందర ప్రెసిడెంట్.

అనురాగంతో నిండిన చేయి అతని మీద.

''యూ ఆర్ డూయింగ్ ఫైన్ మై బాయ్'' అన్నారు ప్రెసిడెంట్.

''నేనునేను'' అంటూ లేవబోయాడు వివేక్.

''లేవకు, నీకు అపెండిక్సు ఆపరేషన్ చేసి లోపల కత్తెర మరచిపోయేరు. దాన్నింతే నీకు నొప్పిరావడం — మా మెటల్ డిటెక్టర్లు కనిపెట్టడం జరిగింది.''

తనకు ఆ క్షణంలో డాక్టర్ల మీద కోపం రాలేదు. వాళ్ళ పొరపాటు నుంచి తన దగ్గరకు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వచ్చే పరిస్థితి ఏర్పడింది.

ప్రెసిడెంట్ వెళ్ళిపోతూంటే ''సార్ మీతో ఒక ఫోటోగ్రాఫ్'' అన్నాడు.

''నువ్వు డిశ్చార్జ్ అయింతర్వాత ''హావ్ టీ అండ్ ఫోటో''అన్నారు ప్రెసిడెంట్.

థ్యాంక్యూ మిస్టర్ ప్రెసిడెంట్ అన్నాడు ఉద్విగ్నం నిండిన కంఠంతో తను.

ప్రెసిడెంట్ హుందాగా నడిచి వెళ్ళిపోతూంటే — ''ఈసారి డాక్టర్లు మరేదైనా మరచిపోతే మళ్ళీ మరోమారు తను ప్రెసిడెంట్‌తో.......



ఆంధ్రభూమి